నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

మంగళవారం 3 అక్టోబర్ 2023 TUESDAY, OCTOBER 3, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు PAGES : 12




సిరిసిల్ల అర్బన్ మండలం పెద్దూరులో డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయం



# రామన్న వస్తున్నాడు

నేడు జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలకు మంత్రి కేటీఆర్

మధ్యపేజీలో..

**జగిత్యాల, ధర్మపురిలో ₹573 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు**

- నూకపెల్లి డబుల్ బెడ్రూం ఇండ్ల కాలనీలో గృహప్రవేశాలు
- జిల్లా పోలీస్ కార్యాలయానికి ప్రారంభోత్సవం
- వెల్గటూర్ అగ్రికల్చర్ డిగ్రీ కళాశాలకు శంకుస్థాపన
- రెండు నియోజవకవర్గ కేంద్రాల్లో బహిరంగ సభలు
- సిరిసిల్లలోనూ అమాత్యుడి పర్యటన
- 561 మంది ఎస్సీ లబ్ధిదారులకు రాయితీ రుణాల అందజేత
- పెద్దూర్, రగుడు డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలు పంపిణీ
- గృహలక్ష్మి పథకానికి శ్రీకారం.. 747 మందికి ప్రొసీడింగ్
- పూర్తయిన ఏర్పాట్లు
- గులాబీమయంగా పట్టణాలు

ప్రగతి ప్రదాత, యువసారథి రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ మంగళవారం జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలో పర్యటించనున్నారు. మొదట జగిత్యాలలో ₹325 కోట్ల పనులకు, ధర్మపురిలో ₹248 కోట్లతో పూర్తి చేసిన పనులకు ప్రారంభోత్సవం చేయనున్నారు. జగిత్యాలలో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం, నూకపెల్లి వద్ద కేసీఆర్ కాలనీలో డబుల్ బెడ్రూం ఇండ్లను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత జగిత్యాల మినీస్టేడియంలో నిర్వహించే బహిరంగసభలో పాల్గొని, ధర్మపురికి వెళ్లనున్నారు. మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించి, ₹247.86 కోట్లతో పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాల పైలాన్‌ను ఆవిష్కరిస్తారు. ఆ తర్వాత జూనియర్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు. వేదిక నుంచే వెల్గటూర్ మండలంలో అగ్రికల్చర్ డిగ్రీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఆ తర్వాత సిరిసిల్ల జిల్లాకేంద్రానికి వెళ్లనున్నారు. సమీకృత కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు హాజరై, 561 మంది ఎస్సీ లబ్ధిదారులకు ₹24.50 కోట్ల రాయితీ రుణాలకు సంబంధించి జంబోచెక్ అందిస్తారు. డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేసి, మండెపల్లిలో గృహలక్ష్మి పథకాన్ని ప్రారంభిస్తారు.

.. 8లో

- రాజన్న సిరిసిల్ల/ జగిత్యాల, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ)



జగిత్యాల అర్బన్ మండలం నూకపెల్లి వద్ద డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయం

## సర్కారు సంకల్పం.. పేదోడి కలల సౌధం

మధ్యపేజీలో..

### నూకపెల్లి కేసీఆర్‌కాలనీ.. నయా పట్టణం

- సిద్ధమైన 4520 డబుల్ బెడ్రూం ఇండ్లు
- ₹300 కోట్ల వ్యయంతో నిర్మాణాలు
- ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- హైదరాబాద్ తర్వాత అతిపెద్ద భవన సముదాయాలు
- నేడు ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్



నూకపెల్లి శివారు ప్రాంతం.. గుట్టను ఆనుకున్న ఆ భూములు 2017కు ముందు పడావు పడి ఎందుకూ పనికిరానివిగా ఉండేవి. కానీ, ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర సర్కారు సంకల్పంతో అక్కడ ఒక పట్టణమే రూపుదిద్దుకున్నది. ₹300 కోట్లతో సకల సౌకర్యాలు, వసతులతో హైదరాబాద్ తదుపరి రాష్ట్రంలోనే అత్యధికంగా ఒకే చోట 4,520 డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించింది. అందులో ఎంపిక చేసిన 3,722 మంది లబ్ధిదారులకు అందజేసే మహత్తర క్షణం వచ్చేసింది. జగిత్యాల కీర్తి కిరీటంలోనే కలికితురాయిగా నిలవబోతున్న నూకపెల్లి కేసీఆర్ డబుల్ బెడ్రూం కాలనీని మంగళవారం రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ ప్రారంభించనుండగా, సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది.

- జగిత్యాల, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ)

## రక్తదానం.. ప్రాణదానం

- ఒకేసారి 6,166 మంది రక్తదానం చేయడం గొప్ప విషయం
- పెద్దపల్లి పోలీసుల సేవలు అభినందనీయం
- రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ కితాబు
- పెద్దపల్లిలో మెగా రక్తదాన శిబిరం విజయవంతం
- రక్తదానం చేసిన కలెక్టర్ దంపతులు

..2లో



పెద్దపల్లి టౌన్ : మాట్లాడుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్, చిత్రంలో ఎంపీ వెంకటేశ్‌నేతకాని, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, సీపీ రెమా రాజేశ్వరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్

## మహాత్ముడికి ఘన నివాళి



కరీంనగర్‌లో గాంధీ విగ్రహానికి నమస్కరిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఉమ్మడి జిల్లాలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కరీంనగర్‌లో మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, పెద్దపల్లిలో మంత్రి కొప్పుల, ఆయాచోట్ల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని, గాంధీ విగ్రహాలు, చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. మహాత్ముని సేవలను కొనియాడుతూ, నేటితరం ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

## కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే అంధకారమే

- వాళ్లవన్నీ ఝూటా మాటలే
- మన వనరులు దోచుకునేందుకు మళ్లీ వస్తున్నరు
- కరీంనగర్ ప్రజల రుణం తీర్చుకోలేనిది
- మరోసారి ఆశీర్వదించండి
- మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్: సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు తదితరులు

.. IVలో



## కరీంనగర్‌లో కృతిశెట్టి

- ది చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి రాక
- జ్యోతి ప్రజ్వలన చేసిన మంత్రి గంగుల

.. 8లో